# హషీష్ పిశాచం

అమ్జద్

బోయింగ్ 747 లాండింగ్ అయిన తర్వాత అప్రాన్‌కు చేరుకోసాగింది. పైలట్ విమానం ఇంజన్లు ఆఫ్ చేశాడు. గమ్యం చేరుకొన్న ప్రయాణీకులలో అత్యధిక భాగం కొన్ని నిమిషాల క్రితం, విమానం తలుపులు తెరచుకోనంత వరకు తమ తమ సీట్లలోనే కూర్చోవలసిందిగా అని ఎయిర్ హోస్టెస్ ఎనౌన్స్‌మెంట్ చేసినా ఖాతరు చేయకుండా గబగబ తమ తమ తలలపై వున్న సొరుగులలో నుంచి పాసింజర్సు తమ తమ బ్రీఫ్ కేసులు మరియు ఎయిర్ బ్యాగ్‌లు తీసుకోసాగారు.



ఈజిప్టు ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ కైరో ఎయిర్‌పోర్ట్‌ను వదిలినప్పట్నించి హమూద అల్‌హరబి తనతోటి ప్రయాణికురాలపై ఓ నిఘాలాంటిది ఉంచసాగింది. ఆమెను చూస్తుంటే ఎక్కడో చూసినట్టుగా అనిపిస్తుందే గాని ఇదిమిత్థంగా పోల్చుకోలేకపోయింది హమూద.

దాదాపు ఆరడుగుల ఎత్తు కలిగి, అందమైన కోలమొహం, మొనదేలిన ముక్కు, కాంతులు వెదజల్లుతూన్న పెద్ద పెద్ద కండ్లు, దట్టమైన కనుబొమలు, కనురెమ్మలు, ఖరీదైన లెటెస్ట్ డిజైన్ గోల్డ్ ఫ్రేం కళ్ళద్దాలు పెట్టుకొనుంది. హమూద తోటి పాసింజరు. పన్నని పెదవుల పైన లేత ఎరుపు రంగు లిప్‌స్టిక్ చక్కగా దిద్దుకొంది. మోకాళ్ళ వరకు నల్లని మేలిరకమైన స్కర్ట్ వేసుకొంది. ఎత్తయిన లావుపాటి పిరుదులకు బిగించిన అండర్‌వియర్, ఆమె నడుస్తుంటే చాలా బిగుతుగా వున్నట్లు అనిపిస్తుంది. లెబనీస్ లేడీస్ బుష్‌షర్టు చేతుల వరకు తొడిగి టక్‌చేసి వుంది. లేత పసుపు రంగు దానిపై రూపాయి నాణెమంత సైజులో వున్న ముదురు ఎరుపు రంగు బిళ్ళలు గల బుష్‌షర్టును చీటికి మాటికి స్కర్ట్‌లో దోపుకోసాగింది. కొద్దిగా హీల్‌వున్న నల్లని పట్టీలు

## దాసరి- నారాయణమూర్తి



"ఒరేయ్ రిక్షా" హిట్ అయిన తర్వాత ఆ కాంబినేషన్‌లో మరో చిత్రం త్వరలో ప్రారంభించబోతున్న విషయం తెలిసి దాసరిని కదిపినప్పుడు "నారాయణమూర్తి నాబిడ్డ. నావాడు తీసే ప్రతీ చిత్రం విప్లవ సందేశాత్మకమైనదే.

మా కాంబినేషన్‌లో మున్ముందు తీయబోయే చిత్రం కూడా ప్రజల భావాలకు అద్దంపడతాయి. ప్రజలు ఇలాంటి చిత్రాలనే ఆదరిస్తున్నారు. తమ బాధల గాథలను తవ్వి పోసిన వాడినే తలకెత్తుకోవడం సహజం కదా!" అన్నారు ప్రతీ సినిమాలో ఒక 'న్యూవేవ్'ను సృష్టించే దాసరి.

—పెన్మెత్స వర్మ.

గల సైండిల్ వేసుకొంది. లేత గులాబిరంగు స్టాకింగ్ తొడిగి వుంది.

ఎడమ భుజానికి ఖరీదైన వేనెటీబ్యాగ్ తగిలించుకొంది. అందమైన, ఖరీదైన ముద్దుగొలిపే లేతగులాబి రంగు శాలువా పాపాయికి చుట్టు కప్పబడి వున్నది. పాపాయిని అప్పుడప్పుడు తన భుజాలపై వేసుకోసాగింది తన ఒడిలో నుంచి. ఆమెకుడి చేతిలో చిన్న పాలసీసా, దానిపై అందంగా చిత్రించిన పాపాయి బొమ్మవేసి వుంది.

కైరో ఎయిర్ పోర్ట్‌లో ఆమె సెక్యూరిటీ చెక్‌అప్ అయ్యేవరకు ఓ యువకుడు ఆమె వెంట వున్నాడు. అతనితో గట్టిగా నవ్వసాగింది ఇంగ్లీషులో మాట్లాడుతు పరిసరాలను మైమరచి.

హమూద మొదట్నుంచి వీరిద్దరినీ గమనించసాగింది. ఆ వ్యక్తి స్మార్ట్‌గా వున్నాడు ఫుల్‌సూట్‌లో.

ఇంటర్నేషనల్ డిపార్చర్ వెయిటింగ్ హాల్‌లోకి వెళ్ళాక ఆమె ననుసరిస్తూ, 'ఆమె కూర్చున్న సీటుకు ప్రక్కగానే కూర్చుంటూ "మర్‌హబ!" అని పలకరించింది హమూద.

"మర్‌హబ్ (హలో...)" అని ఆశ్చర్యపోతూ "మసాల్ ఖైర్" (గుడ్‌ఈవినింగ్) అని అంది ఆమె.

"మసాల్ నూర్!" (వెరీగుడ్ ఈవినింగ్) అని జవాబు ఇచ్చింది హమూద. హమూద తన పరిచయం ఇద్దామనుకొంటుండగానే ఎక్కడ్నించో వున్నట్టుండి ఓ నూనుగు మీసాల యువకుడు ఆమె దగ్గరకు నవ్వుతూ వస్తూ "గుడ్ ఈవినింగ్" అని అన్నాడు ఫ్రెంచిలో.

ఫ్రెంచిలోనే ఆమె సమాధానం ఇస్తూ నవ్వింది. అతనింకా ఏదో అన్నాడు ఫ్రెంచిలో. హమూదకు అర్థం కాలేదు. ఆమె వెంటనే లేచి కొద్ది దూరంలోనే వున్న మరో సీటులో కూర్చుంది అతనితో! వాళ్ళిద్దరు మాటల్లోకి దిగారు. అలా ఓ అరగంట గడిచాక ఎలక్ట్రానిక్స్ ఫ్లైట్ ఇన్ఫర్మేషన్‌లో మా ఫ్లైట్ లాండ్ అయిన సూచన వచ్చింది. దాన్నిబట్టి మరో గంటలో బోర్డింగ్ మొదలు కాగలదని అర్థం జేసుకొని తన వెనిటీబ్యాగ్‌లో నుంచి నవల తీసి చదువుకోసాగింది హమూద.

హమూద అల్‌హరబి కస్టమ్స్‌లో స్పెషల్ ట్రైనింగ్ చేసి హాలెండ్ నుంచి కైరలో మీదుగా ఒక హోమ్ కంట్రీకి చేరుకోసాగింది. కైరో ఎయిర్‌పోర్ట్‌లో ట్రాన్సిట్ పాసింజర్‌గా తన కనెక్టింగ్ ఫ్లైట్ కోసం ఎదురు చూడసాగింది.

హమూద 'డాన్సెస్ విత్ వోల్ఫ్స్' నవల చదువుతూన్నప్పటికి ఆమె ధ్యాసంతా తనకు ఎదురుగా కూర్చొని మాట్లాడుకుంటున్న వారిద్దరి వైపే వుంది. ముఖ్యంగా ఆమె ఎత్తుకున్న శిశువు వైపుకు తదేకంగా చూడసాగింది.

శిశువులో ఎలాంటి చలనం కనిపించలేదు. కనీసం ఏడవడం, ఆడుకోవడం లాంటివి కూడా చేయడం లేదు. ఆమె పాలు కూడా పట్టించడం లేదు. దాదాపు ఓ గంట గడచిపోయింది. మరో గంట తర్వాత బోర్డింగ్! ఆ తర్వాత తాము చేరుకోవలసిన గమ్యం. మరో గంటన్నర కస్టమ్స్ నుంచి బయటపడి ఇంటికి చేరుకునే వరకు మరో గంట కావాలి కనీసం. ఇలా ఆలోచిస్తూ, నవల చేతిలో పట్టుకొని ఆ యువతిని తన కంటి చూపుల రేంజిలోనే వుంచుకొంది.

** ** **

బోర్డింగ్ మొదలవుతూండగా హమూద ఆ యువతిని అనుసరించింది. ఆమె మొహంలో చిగురిస్తూన్న ఛాయలను హమూద పసిగట్టక పోలేదు.

ఎయిర్ హోస్టెస్ సహాయంతో ఆమె క్రెడిల్ దగ్గర తన సీటు తీసుకొంది. పాపాయిని క్రేడిల్‌లో పెట్టింది.

హమూద ఎయిర్ హోస్టెస్‌ను రిక్వెస్ట్ చేసి ఆ యువతికి ప్రక్కసీటులో తను కూర్చుంది.

హమూద కూర్చొంటూ అంది "మర్‌హబ!"

"మర్‌హబ" అంది గాబరాపడుతున్న ఆమె మొహాన్ని టిష్యూ పేపర్‌తో అంటి అంటకుండా తుడుచుకొంటూ.

"మీ పేరు?" అనడిగింది హమూద అరబ్బీలో.

"సారా!" అనంది తడబడుతూ.

"జిద్దా? రియాదా?" అడిగింది హమూద.

"జిద్ద" జవాబుచ్చింది సార.

తనలో చెలరేగుతూన్న కలవరపాటును కప్పిపుచ్చుకోవడానికి ఎయిర్‌ఫోన్ తీసి చెవులకు పెట్టుకొని పాటలు వింటూ, కనులు మూసుకొని తన సీటునుకాస్త వెనక్కు బటన్‌ద్వారనొక్కి ఒరిగింది. ఆ తర్వాత నిద్రపోతూన్నట్లుగా నటించసాగింది సార.

టేక్ ఆఫ్ అయిన ఓ పదిహేను నిమిషముల తర్వాత ఎయిర్ హోస్టెస్ చాక్లెట్లు, పిప్పర్‌మెంట్లు సర్వ్ చేసింది. మరో అరగంట తర్వాత కూల డ్రింక్స్‌కూడా సర్వ్ చేశారు. కావలసినవారు టీ లేదా 'ఖువ' (అరేబియన్ – కాఫీ) తీసుకొన్నారు.

హమూద ఓ మ్యాంగో జ్యూస్ తీసుకొంది. ఆ తర్వాత ఫ్లైట్ మ్యాగజైన్‌తో కాలం గడపసాగింది. ఎదురుగా వున్న పాప మీద ఆమె చూపులు ఆని వున్నాయి. ఆ పాపలో ఎలాంటి చలనం లేకుండా పడి వున్నట్లు తోచింది హమూదకు.

హమూద అవ్యక్తమైన వ్యాకూలతకు గురైంది. మ్యాగజైన్‌ను పక్కకు పెట్టేసి తన వెనిటీ బ్యాగ్‌లోని నవలను తీసి మిగిలిన

భాగాన్ని చదవడం మొదలెట్టింది.. "డాన్స్ విత్ ఓల్ఫ్స్' సంగతి దేవుడెరుగు కాని ఆమె మస్తిష్కం డాన్స్ విత్ అన్‌స్టర్టెన్ థాట్స్‌లలో చిక్కుకుంది.

** ** **

ఫ్లైట్ కెప్టెన్ కొన్ని నిమిషాల్లో జిద్ద ఎయిర్ పోర్ట్ చేరుకోబోతున్నామని ప్రకటించాడు.

సార ఉలిక్కిపడినట్లు లేచి గబగబా బాత్‌రూం వైపుకు వెళ్ళింది తన సీటు బెల్టును విదిలించి.

చాలాసేపు తర్వాత సార బాత్‌రూంలో నుంచి ముస్తాబై తిరిగొచ్చి తన సీట్లో కూర్చొంటూ నవ్వుమొహంతో హమూద్ వైపు చూస్తూ "బోర్ జర్నీ!" అని అంది ఇంగ్లీషులో.

"ఎయిర్ జర్నీ బోరా! ఎయిర్‌లైన్స్ సర్వీస్ బోరా?" అని అరబ్బీలో అడిగింది హమూద నవ్వుతూ.

"రెండూను!" నవ్వుతూనే అరబ్బీలో జవాబు ఇచ్చింది సార.

సార నవ్వుతూ, తలూపుతూ నెనిటీబ్యాగ్‌లో నుంచి బుర్ఖా తీసి వేసుకొంది. అది కేవలం భుజాలనుంచి మోకాళ్ళ వరకే వుంది. మొహానికేమి కప్పుకోలేదు.

ప్లేన్ లాండ్ అయింది ఒక కుదుపులో.

విమానం తలుపులు తెరుచుకొన్నాయి.

సారలేచి నిలబడి మరోసారి తన బుర్ఖాను సవరించుకొంది. హమూద కూడా లేచి నెనిటీబ్యాగ్‌ను ఎడం చేతికి తగిలించు కొని చనువుతో క్రేడిల్‌లోవున్న పాపాయిని ఎత్తుకోబోయింది.

సార మెరపులా ఆమె రెండు చేతులను పట్టుకుని వారిస్తూ, నవ్వి "షుక్రాన్!" (థాంక్యూ) అంటూ పాపను ఎత్తుకొని భుజాలపై వేసుకొంది.

హమూద్ మరేమి మాట్లాడలేదు.

సార పాపాయితో కనుమరుగైంది. హమూద నలువైపులా చూడసాగింది విమానం మెట్లు దిగుతూ. అప్పుడే కదలి వెళుతున్న పాసింజర్ బస్‌లోకి వెళుతూన్న సారను చూపింది హమూద. తను విమానం నుంచి క్రిందికి దిగే లోపున సార మొదట్నుంచి సిద్ధంగా వున్న బస్‌లోకి ప్రవేశించింది. రెండవ ప్యాసింజర్ బస్‌లో హమూద వెళ్ళి కూర్చుంది. బస్ టర్మినల్ దగ్గరకు వచ్చి ఆగింది.

వాళ్ళంతా కళ్ళు జేసుకొంటూ ఇంటర్నేషనల్ అరైవల్ హాల్‌లో చూడసాగింది హమూద సార కోసం.

ఇమిగ్రేషన్ క్లియరెన్స్ తర్వాత సార భుజాన వేసుకొన్న పాపాయితో ఇవతలకి వచ్చింది.

సార కన్వేయిర్ బెల్ట్‌కు చివరన నిలబడి వుంది అందరికి కొద్ది దూరంలో. హమూద కన్వేయర్ బెల్ట్‌కు దగ్గరే నిలబడి తనకు దూరంగా వున్న సార మొఖకవళికలను చూడ సాగింది.

తన బ్యాగేజి రాగానే హమూద కన్వేయర్ బెల్టుపై నుంచి తీసుకొని ట్రాలీపై వేసి తోసు కుంటూ, లాంజ్‌లో పచార్లు చేస్తున్న ఓ కస్టమ్స్ ఆఫీసరుతో మాట్లాడింది. అతడు సీరియస్‌గా హమూద చెప్పిన కథనాన్ని విన్నారు.

** ** **

సార సూట్‌కేస్‌ను క్షుణ్ణంగా పరిశీలించాడు కస్టమ్స్ ఆఫీసర్. నిషేధించబడిన వస్తువులు ఏమైనా దొరుకుతాయేమోనని. అలాంటిదేమి సార సూట్‌కేస్‌లో లేవంధున పెదవి విరుచు కొన్నాడు. ఆ సూట్‌కేసులో కేవలం సార వేసుకునే మేక్సీలు, స్కార్ఫ్స్, దుప్పట్లు మరియు అందమైన పాపాయి బట్టలు తప్ప మరేమి లేవు. ముఖ్యంగా ఈ రోజుల్లో కింగ్‌డమ్‌లో స్మగ్లింగ్ అవుతున్న డ్రగ్స్ గురించి ప్రభుత్వం కట్టుదిట్టమైనచర్యలు తీసుకొంటుంది. అంతే గాకుండా స్మగ్లింగ్ చేసే డ్రగ్స్ ట్రాఫికర్స్‌ను మరణ శిక్షణ కూడా విధిస్తుందీ ప్రభుత్వం.

లేడీస్ కస్టమ్స్ ఆఫీసరు సారను ప్రత్యేకంగా మరియు అనుమానాస్పదంగా ఆమెను పరిశీ లించింది లేడీస్ రూంలో. తమకందిన సమాచారం బోగస్ అయి వుంటుందను కొంటూ టేబుల్ మీద సార పరుండబెట్టిన పాపాయి వైపు తన దృష్టిని సారించింది కస్టమ్స్ ఆఫీసర్. పాపాయి కదలిక మెదలక అలాగే పరుండడంతో హమూద చెప్పిన అనుమానమే లేడీస్ కస్టమ్స్ ఆఫీసర్‌కు కలిగింది.

అందమైన విలువైన దుస్తుల్లో వుంది పాపాయి. లేడీస్ కస్టమ్స్ ఆఫీసరు ముద్దుగొలుపుతున్న ఆ పాపాయి బుగ్గలను గిల్లింది నెమ్మదిగా. ఆమె చేతికి పాపాయి శరీరం చల్లగా తగిలింది. తన కుడి చేతితో పాపాయి శరీరాన్ని నలువైపులా దేనినో దేన లాడుతున్నట్లు వెతికింది. తన అనుమానం నమ్మకంలోకి మారసాగింది. సహాయం కోసం బయట పచార్లు చేస్తున్న ఆఫీసరును పిలిచింది గదిలో వున్న లేడీస్ కస్టమ్స్ ఆఫీసరు.

కస్టమ్స్ చీఫ్ ఆఫీసరుకూడా అక్కడికి చేరు కొన్నాడు. వైర్‌లెస్‌మీద డాక్టరును పిలిచాడు. ఎయిర్‌పోర్టు పరిధిలో వున్న హాస్పిటల్ నుంచి కొన్ని నిమిషాల్లో డాక్టరు వచ్చాడు అంబులెన్స్‌లో.

దయాదాక్షిణ్యాలు లేకుండా చల్లబడి వున్న పాపాయి పొట్టలో హాషిష్ ప్లాస్టిక్ సంచులు డ్రగ్స్‌మాఫియా క్రూరత్వానికి అద్దం పట్టాయి.

తల్లడిల్లిన, సున్నిత మాతృహృదయం గల లేడీస్ కస్టమ్స్ ఆఫీసరు కన్నీటి ధారలు, ఆర్తనాదాలు కస్టమ్స్ హాలులో మారుమోగసాగాయి.

---

## హైకూలు

చావాళ్ళకి కలిసాం మిత్రులం
రాత్రి విందులో
జ్ఞాపకాల్ని నెమరేసాము

రిటైర్ అయ్యాక
అసలు తోచుబడి లేదు.
ఈ సాయంత్రం ఎవరి టైం దొంగిలించను!

ముసురు తెరిపిస్తోంది
మబ్బు సందు సూర్యుడు
విచ్చుకొంటున్న మొగలి పువ్వు.

ఆకాశంలో
పాపం పగటి చంద్రుడు
సత్తు రూపాయి నాణెం

ఎన్నాళ్ళ నుండి పంపుతుందో
మావూరి కొండ
రోజుకో సూర్యుణ్ణి

మొహరం పులి తెచ్చిన సందడి
తిరిగి పండగతో పోలేదు
కొన్నాళ్ళు పిల్లల్తో ఉంది.

రాక సరే
పోతూ ఏడిపించింది బస్సు
దుమ్ము రేపి

చంద్రుణ్ణి, చుక్కల్ని
దగ్గర్నుంచి చూపించింది
రాత్రి , కాలువ — బి.వెంకట్రావు